GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 సంచిక : 246 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ శనివారం 27-04-2024 పేజీలు : 3

Spot Speed NEWS

T MEDIA

న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

APGVB రోడ్, మామిళ్లగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365

మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు, ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్

Please Subscribe : tmedia.net.in

# దూకుడు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి

## -పార్టీ నాయకులకు దిశా నిర్ధేశం..

**మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్:** మాటకు మాట.. విమర్శకు ప్రతివిమర్శ.. ఎత్తుకు పైఎత్తుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దూసుకెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కనీసం 12 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తు అభ్యర్థుల కోసం ప్రచారం చేయడమే కాకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతులవుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. వాటికి ముఖ్యమంత్రి కూడా ధీటుగా సమాధానం ఇస్తున్నారన్న అభిప్రాయం సర్వత్రా కలుగుతోంది. ఆ పార్టీ నాయకులు విసిరే సవాళ్లను కూడా ముఖ్యమంత్రి స్వీకరిస్తుండడం గమనార్హం. ఉదాహరణకు, ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తామని ఇటీవల సీఎం చేసిన ప్రకటన క్రమంలో.. ఆలోగా రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాలు చేశారు. ఆ సవాలును స్వీకరించిన రేవంత్ రెడ్డి.. రాజీనామా పత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. చివరికి శుక్రవారం నాడు హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్ద తన రాజీనామా పత్రాన్ని ప్రదర్శించారు.మరోవైపు, బీజేపీపై కూడా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ దాడికి




వెనుకాడడం లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలను సైతం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముస్లీం రిజర్వేషన్లను తొలగిస్తామని సిద్ధిపేటలో అమిత్ షా చేసిన ప్రకటనను సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా తిప్పికొట్టారు. బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించి.. ఆ పార్టీని ఇరుకున పెట్టారు. అంతేకాకుండా, బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని అభివర్ణించడమే కాకుండా ఈస్ట్ ఇండియా కంపెనీ తరహాలో దోచుకోడానికి బీజేపీ కీలక నేతలు వస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో గత పదేళ్ల బీజేపీ పాలనలో తప్పిదాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలు, తెలంగాణకు ఏమి చేయకపోవడాన్ని ఎత్తిచూపుతూ బీజేపీపై చార్జిషీటు కూడా విడుదల చేశారు.రాజకీయంగా ఏ పార్టీ అయినా, ఏ నాయకుడైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదన్న సంకేతాన్ని రేవంత్ రెడ్డి పంపిస్తున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. విమర్శలు, ఆరోపణలకు గట్టిగా సమాధానం చెప్పకపోతే ఎన్నికల సమయంలో పార్టీ నష్టపోయే అవకాశాలు ఉంటాయని సీఎం భావిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అందువల్ల ఇతర పార్టీలు చేస్తున్న విమర్శలను గట్టిగా తప్పింకొట్టే విషయంలో పార్టీ నాయకులకు కూడా రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.

# ప్రధాని మోడీ భయపడుతున్నారు

## రాహుల్ గాంధీ



**టిమీడియా, ఏప్రిల్ 26,న్యూఢిల్లీ :** ప్రధాని మోడీ భయపడుతున్నారని, స్టేజీపై కన్నీళ్లు కూడా పెట్టుకోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. శుక్రవారం కర్ణాటకలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడారు. "ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని మోడీ యత్నిస్తుంటారు. కొన్ని సార్లు చైనా, పాకిస్థాన్‌ల గురించి మాట్లాడతారు. కొన్ని సార్లు మిమ్మల్ని పళ్లాలు మోగించమని అడుగుతారు. మీ మొబైల్ ఫోన్స్‌ల్లో టార్చ్‌లైట్‌ని ఆన్ చేయమని అడుగుతారు" అని అన్నారు.భారత్‌లో పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల సహా కొన్ని కీలకాంశాలు ఉన్నాయని, కేవలం కాంగ్రెస్ మాత్రమే నిరుద్యోగాన్ని నిర్మూలించగలదని, ధరల పెరుగుదలను అదుపు చేయటలదని, ప్రజలకు వారి వాటాను అందించగలదని అన్నారు.ప్రధాని మోడీ పేదల నుండి డబ్బు దోచుకుని, కొందరిని మాత్రమే కోటీశ్వరులను చేశారని మండిపడ్డారు. దేశంలోని 70 కోట్ల మంది ప్రజల సంపదకు సమానమైన సంపద కేవలం 22 మంది వద్ద మాత్రమే ఉందని, దేశంలోని 40 శాతం సంపదను కేవలం ఒక్క శాతం మంది మాత్రమే నియంత్రిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుత పథకంలో దళితులు, ఒబిసిలు, గిరిజనులు, మైనారిటీలు, పేద, సాధారణ కేటగిరీ ప్రజలకు ఎలాంటి అవకాశం లేదని అన్నారు.ఒక్క లైన్‌లో చెప్పాలంటే .. కొందరు బిలియనీర్లకు ప్రధాని ఏ సంపదనైతే దోచిపెట్టారో .. అదే సంపదను తాము దేశంలోని పేద ప్రజలకు పంచి పెడతామని అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఇవి గతంలో జరిగిన ఎన్నికల వంటివి కాదని, భారత దేశ చరిత్రలో మొదటిసారి ఓ పార్టీ, ఓ వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నారని, వారికి బుద్ధి చెప్పాలని అన్నారు.

## ఆప్ తరపున ప్రచారం చేయనున్న సునీతా కేజ్రీవాల్



**టిమీడియా, ఏప్రిల్ 26,న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ పార్టీ తరపున ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ భార్య సునీత ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 27న ఈస్ట్ ఢిల్లీ నియోజకవర్గంలో రోడ్‌షో ద్వారా ఆమె తన ప్రచారాన్ని ప్రారంభించనున్నారని ఢిల్లీ మంత్రి అతిషి శుక్రవారం ప్రకటించారు. సునీతా కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజల నుండి ఓట్లను, ఆశీర్వాదాలను కోరతారని అన్నారు. ఆప్ తరపున ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హర్యానాల్లో ప్రచారం చేపడతారని అన్నారు. శనివారం ఈస్ట్ ఢిల్లీలో మొదటి రోడ్ షో నిర్వహిస్తారని, వెస్ట్ ఢిల్లీలో ఆదివారం మరో రోడ్‌షో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పొత్తుతో ఆప్ పోటీ చేస్తోంది. ఈస్ట్ ఢిల్లీ, వెస్ట్ ఢిల్లీ, సౌత్ ఢిల్లీ, న్యూఢిల్లీ స్థానాలకు ఆప్ తన అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్ నార్త్‌ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ, చాందినీ చౌక్ సీట్లలో పోటీ చేస్తోంది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆరోపణలపై మార్చి 21న అరెస్టయిన కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో 14 రోజుల పాటు పొడిగించిన సంగతి తెలిసిందే.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో..

# రిటైర్డ్ ఐజీ ప్రమేయం

### -నిందితులు సమాజంకి హాని కలిగించేలా ప్రవర్తించా రు

### -సీపీ శ్రీనివాస్ రెడ్డి



**మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులు సమాజం మొత్తానికి హాని కలిగించేలా ప్రవర్తించారన్నారు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఇప్పటి వరకు ఫోన్ టాపింగ్ కేసులో నలుగురు అరెస్ట్ అయ్యారు. ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధా కిషన్ రావులను ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణకు వచ్చిన వీరు ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారని పోలీస్ కమిషనర్ తెలిపారు. అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతే వీరిని అరెస్టు చేసినట్టు స్పష్టం చేశారు. త్వరలో రిటైర్డ్ ఐజిని అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐజి ప్రస్తుతం హైదరాబాదులో లేరని, ఆయన ఎక్కడున్నా సరే త్వరలో రప్పించే ప్రయత్నం చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రిటైర్డ్ ఐజిపై ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే ఆ ప్రక్రియ సైతం జరుగుతుందని చెప్పారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం అన్ని కేసుల లాగా కాదని అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవహారంపై అరడజన్ ప్రెస్?నోట్?లు ఇచ్చామని, ప్రస్తుతం ఈ కేసు గురించి లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని నిందితులు ఎవరైనా సరే తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు.రెడ్ కార్నర్ నోటీసు అంశంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన తెలిపారు. కొంతమంది ఇప్పటికే రెడ్ కార్నర్ నోటిస్ ఇచ్చారని ప్రచారం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. అలా ప్రచారం చేస్తే నిందితులు అలర్ట్ అయ్యి రెమెడీస్?ను కనుగొనే అవకాశం ఉందని శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సరైన సమయంలో ప్రెస్ మీట్ పెట్టి అన్ని వివరాలు వెల్లడిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు అరెస్టు అయ్యారు. ప్రస్తుతం నాంపల్లి కోర్టులో ఈ నలుగురు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వీరిపై సైబర్ టెర్రరిజం సెక్షన్లు సైతం పోలీసులు నమోదు చేశారు. దీనిపై నాంపల్లి కోర్టులో ఇప్పటికే మెమో దాఖాలు చేశారు. ఐటీ ఆక్ట్ సెక్షన్ 66 (%ట%) ను నలుగురు నిందితులకు అటాచ్ చేశారు. ఈ సెక్షన్ కనుక రుజువైతే జీవిత ఖైదీగా శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.

# ఇబ్బడిముబ్బడిగా క్రెడిట్ కార్డుల వాడకం





- -ఆన్‌లైన్‌లో రూ.1 లక్ష కోట్ల వ్యయం
- -రూ.60వేల కోట్ల చేరువలో ఆఫ్‌లైన్ లావాదేవీలు
- -దేశంలో 10.2 కోట్ల కార్డులు

**మీడియా, ఏప్రిల్ 26, న్యూఢిల్లీ :** క్రెడిట్ కార్డు వ్యయాలు రికార్డ్ స్థాయిలో పెరిగాయి. 2024 మార్చిలో తొలిసారి ఆన్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల ఖర్చులు రూ.1,04,081 కోట్ల మార్క్‌ను అధిగమించాయి. 2024 ఫిబ్రవరిలోని రూ.94,774 కోట్లతో పోలిస్తే 10 శాతం పెరగ్గా.. 2023 మార్చిలో నమోదైన రూ.86,390 కోట్ల వ్యయాలతో పోలిస్తే ఏకంగా 20 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. చిన్న కొనుగోళ్లకూ క్రెడిట్ కార్డులను వినియోగిస్తుండటంతో వీటి పరిమాణం గణనీయంగా పెరిగింది. దీంతో ఆన్‌లైన్‌లోనూ కొనుగోళ్లు రికార్డ్ స్థాయిలకు చేరుతున్నాయి. దేశంలో క్రెడిట్ కార్డుల సంఖ్య 10.2 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం పెరిగింది.క్రెడిట్ కార్డులతో ఆఫ్‌లైన్‌లో జరిగే పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) లావాదేవీలూ భారీగానే పెరిగాయి. 2023 మార్చిలో రూ.50,920 కోట్లుగా ఉన్న ఆఫ్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల వ్యయాలు.. గడిచిన నెలలో19 శాతం పెరిగి రూ.60,378 కోట్లకు చేరాయి. మొత్తంగా క్రెడిట్ కార్డ్ లావాదేవీలు 20 శాతం పెరిగి రూ.1,64,586 కోట్లకు చేరాయి. క్రెడిట్ కార్డుల జారీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 20.2 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానంలో ఎస్‌బిఐ 18.5 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్ 16.6 శాతం, యాక్సిస్ బ్యాంక్ 14 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 5.8 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయి. క్రెడిట్ కార్డులు జారీ చేస్తున్న టాప్ 10 బ్యాంకులే మొత్తం 90 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి.

# రాజీనామా లేక అలా ఉండదు

### -హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్.



**మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్:** మోసం చేయాలనుకునే ప్రతీ సారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు.హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికాళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. "హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో" అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

## తెలంగాణలో ఉద్రిక్తత

# సవాళ్లతో వేడెక్కిన గన్‌పార్క్



**మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్:** గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. రైతు రుణమాఫీపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. మాజీ మంత్రి హరీష్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్ మధ్య సవాళ్లు-ప్రతి సవాళ్ల మాటల తూటాలు పేలుతున్నాయి. రాజీనామాపత్రం జేబులో పెట్టుకొని సిద్ధంగా ఉండాలంటూ %ౌ% సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రాజీనామా లేఖతో %ౌ% గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. దీంతో గన్ పార్క్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. హరీష్‌రావు సవాల్‌తో పోలీసులు భారీగా మోహరించారు. గన్‌పార్క్ వద్ద అనుమతి లేదని పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### దమ్ముంటే సిఎం రేవంత్ సవాల్ స్వీకరించాలి : హరీష్ రావు

గన్ పార్క్ అమరుల స్తూపం వద్ద నివాళులర్పించిన హరీష్ రావు.. మీడియాతో మాట్లాడుతూ %ౌ% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. ఆయనకు రావడానికి మొహమాటంగా ఉంటే పీఏతోనైనా స్టాఫ్‌తోనైనా రాజీనామా లేఖను పంపించాలన్నారు. జర్నలిస్టుల సాక్షిగా.. మేధావుల చేతిలో రాజీనామా లేఖను పెడుతున్నానన్నారు. ఆగస్టు 15లోగా ఏకకాలంలో రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ఇప్పటికే మోసం చేసిందని ఆరోపించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని ధ్వజమెత్తారు. సోనియమ్మ మాట అంటూ రేవంత్ రెడ్డి ప్రజలను ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. రైతుల కోసం తన రాజీనామా తన ఒక్క ఎమ్మెల్యే పదవి గొప్ప కాదని %ౌ% రైతుల కోసం తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని హరీష్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి తను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. సోనియా గాంధీ పేరుతో తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టించారని హరీష్ రావు ధ్వజమెత్తారు.

### హరీష్ రావు సవాలును సిఎం రేవంత్ స్వీకరించాలి : తలసాని శ్రీనివాస్

గన్ పార్కు వద్దకు చేరుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హరీశ్‌రావుకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ %ౌ% రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పిందంటూ మండిపడ్డారు. డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. ఇప్పుడు ఆగస్టు 15 అంటూ మరోసారి ఎన్నికల స్టంట్ వేస్తోందన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే హరీష్ రావు సవాల్‌ను స్వీకరించి ఇక్కడికి రావాలని సవాలు విసిరారు. ఈరోజు కాకపోయినా రేపైనా హరీష్ రావు సవాల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వీకరించాలని తలసాని డిమాండ్ చేశారు.

# ఎండలు జోరు..కూలీలు బేజారు

**- ఉపాది ప్రదేశాల్లో కనిపించని వసతులు**

**- ఇబ్బందుల్లో కూలీలు**

**టిమీడియా, ఏప్రిల్ 26,మల్హర్ రావు:** భానుడు భగభగకు తోడుగా డిఆర్డీఏ,ఉపాదిహామీ పిల్డ్ అసిస్టెంట్స్ నిర్లక్ష్యంగా ఉపాది కూలీల పాలిట శాపంగా మారుతోంది.పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ వసతితోపాటు, పస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాల్సి ఉండగా అవేమి కానరావడం లేదు.గత్యంతరం లేక తామే ఇండ్ల నుంచి బాటిళ్లను తెచ్చుకుంటున్నామని, అయితే అవి పని పూర్తియ్యేవరకు సరిపోవడం లేదంటున్నారు. అలాగే నీడ వసతి కూడా ఎక్కడా ఏర్పాటు చేయడం లేదని, ఇక పని సమయంలో గాయపడ్డ,వడదెబ్బకు గురైన ప్రథమ చికిత్స అందించేందుకు పస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో లేవని చెబుతున్నారు.

కానరాని వసతులు..

ఉపాధిహామీలో పనిచేసే కూలీలు ఎండలకు అలసిపోతే కాసేపు సేద తీరేందుకు భోజన సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం గతంలో టెంట్ లను సరఫరా చేసింది. వాటిని పిల్డ్ అసిస్టెంట్లు పనిచేసే ప్రాంతాలకు తీసుకెళ్లి కూలీలకు నీడ కల్పించేవారు అయితే గత ప్రభుత్వం 2020 మార్చి 20న పిల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి 2021 ఆగస్టులో తిరిగి మళ్ళీ విధుల్లోకి తీసుకుంది.అయితే గతంలో వారికి ఇచ్చిన టెంట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. సంబంధించిన అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడంతో అవి ఎక్కడికి వెళ్లాయనే ప్రశ్న తలెత్తుతోంది. అలాగే పనిచేసే చోట కూలీలు గాయపడితే వారికి ప్రథమ చికిత్స సంధించేలా మెడికల్ కిట్లు సైతం అందించారు.2016 వరకు వీటిని అందించిన ప్రభుత్వం ఆ తరువాత వాటిని విస్మరించింది.ఎండల్లో పనిచేసే కూలీలకు తాగునీరు అందుబాటులో ఉంచడం ఎంతో కీలకం కనీసం ఆ సదుపాయం సైతం అధికారులు కల్పించకపోవడం గమనార్హం.



పత్తాలేని పరికరాలు..

ఉపాది పనులకు హాజరైయ్యే కూలీలకు అవసరమైన పరికరాలను గతంలో ప్రభుత్వమే సరఫరా చేసేది.గడ్డపారలు, పారలు,ఇనుప తట్టలు,చెట్లను నరికివేసేందుకు గొడ్డళ్లు,కొడవళ్లు అందించేది.క్రమంగా వాటి సరఫరా సైతం నిలిపివేసింది.దీంతో కూలీలు వాటిని సొంతగా కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సిన దుస్థితి. తాగునీటి కోసం కూలీలకు గతంలో రూ.5 చెల్లించేవారు. అలాగే ఏప్రిల్,మే నెలల్లో ఎండల్లో పనిచేసే కూలీలకు 20 శాతం అదనపు వేసవి భత్యం చెల్లించేవారు.ఇటీవల ఉపాధిహామీ పథకంలో సవరణలు చేసిన కేంద్రం కూలీలకు అందాల్సిన ఈ రెండు ప్రయోజనాలను నిలిపివేసింది. పరికరాల మాట అటుంచుతే కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోక పోవడంతో పనులకు హాజరైయ్యేవారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి పని ప్రదేశాల్లో వసతులు కల్పించేలా చూడాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో గ్రామపంచాయితీలు 15,జాబ్ కార్డులు 8.736, నమోదు చేసుకున్న కూలీలు 20,701. పనులకు హాజరవుతున్న కూలీలు 2,982,కనీస సౌకర్యాలు లేవు..పోచంపల్లి ఐలక్క ఉపాది కూలిపని ప్రదేశంలో నీళ్లు,నీడ, మెడికల్ కిట్లు తదితర సౌకర్యాలు అధికారులు కల్పించడం లేదు.అసలే ఎండలు మండుతున్నాయి. పరికరాలు అందడం లేదు..మల్లయ్య..ఉపాధి కూలి ఉపాధిహామీ పథకంలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా ఉపాది పనులు నిర్వహించడానికి గడ్డపరాలు,పార,తట్టలు,కొడవాళ్ళు,గొడ్డళ్లు తదితర పరికరాలు సరఫరా చేయడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం అందించాలి.





# ఎవరు వచ్చినా చేర్చుకుంటాం

**-సంభాని చంద్రశేఖర్ లాంటి వాళ్లు కూడా వెనక్కి వచ్చారు**

**-టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**టిమీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీలో ఘర్ వాపసీ మొదలు పెట్టామని, చాలా మంది నాయకులు వెనక్కి వస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంభాని చంద్రశేఖర్ లాంటి వాళ్లు కూడా వెనక్కి వచ్చారని, ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్నారు. మనకు వ్యతిరేకంగా పని చేసిన వాళ్ళను కూడా చేర్చుకోవాలని హైకమాండ్ సూచించిందని వెల్లడించారు. సంగారెడ్డిలో నాకు వ్యతిరేకంగా పని చేసిన వాళ్ళు వచ్చి చేరతానన్నా, చేర్చుకుంటామన్నారు.ఏఐసీసీ నిర్ణయాల మేరకే నడుచుకుందాం. మనకు పదవులు సోనియాగాంధీ.. రాహుల్ కష్టమే. రాజీవ్ గాంధీని చంపిన వ్యక్తులను క్షమించిన గుణం సోనియాగాంధీ, రాహుల్.. ప్రియాంకది. మనం వాళ్ళ నీడలో రాజకీయంగా బతుకుతున్నాం. నా దగ్గర కూడా వ్యతిరేకంగా ఐదారుగురు పని చేశారు. వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. మళ్ళీ వస్తానంటే రమ్మని చెప్పినా. అమిత్ షా మైనార్టీ రిజర్వేషన్లు తీసేస్త అంటున్నారు. మైనార్టీలు జాగ్రత్తగా ఉండండి బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తోంద"ని జగ్గారెడ్డి అన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన సంగిశెట్టి జగదీష్ :** ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన నాయకుడు సంగిశెట్టి జగదీష్ సొంతగూటికి తిరిగొచ్చారు. ఘర్ వాపసీలో భాగంగా కాంగ్రెస్ పార్టీలోకి తిరిగొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆయన కాంగ్రెస్ పార్టీని వీడారు. ఇప్పుడు మళ్లీ సొంత పార్టీలోకి తిరిగొచ్చారు.

## రెండో విడత పోలింగ్.. ఓటేసిన ప్రముఖులు

**టిమీడియా, ఏప్రిల్ 26, ఢిల్లీ:** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల రెండో దశ పోలింగ్ కొనసాగుతోంది. 13 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా..పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. గతేడాది తీవ్రస్థాయి ఘర్షణలతో ఉక్కిరిబిక్కిరి అయిన మణిపుర్‌లోని పలు పోలింగ్ బూత్‌ల వద్ద భారీగా బలగాలను మోహరించారు.అలప్పుళ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న కేసీ వేణుగోపాల్ ఓటేశారు. మాజీ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే బెంగళూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ బెంగళూరులోని పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిల్చొని ఓటు వేశారు. ప్రజలంతా ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తిరువనంతపురం కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ లైన్‌లో నిల్చొని ఓటేశారు. మీరు నమ్మిన వ్యక్తిని ఎంచుకోవడం ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు పోలింగ్‌లో పాల్గొనాలని ఓటేసిన అనంతరం ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అన్నారు. బీజేపీ బెంగళూరు సౌత్ అభ్యర్థి తేజస్వీ సూర్య, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన సతీమణి సుధా మూర్తి, కేంద్రమంత్రి, బెంగళూరు నార్త్ అభ్యర్థి శోభా కరంద్లాజె, విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి హర్ష వర్ధన్ శింగ్లా, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ కుటుంబం, పశ్చిమ్ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, కేంద్రమంత్రి, జోధ్‌పుర్ అభ్యర్థి గజేంద్ర సింగ్ షెకావత్, బీజేపీ తిస్సూర్, పథనంథిట్ట అభ్యర్థులు సురేశ్ గోపి, అనిల్ ఆంటోనీ ఓటు వేశారు. 'చిరుత' బ్యూటీ నేహా శర్మ బిహార్‌లో, మలయాళీ నటుడు టొవినో థామస్ కేరళలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.




## పెళ్లింట విషాదం.. ఆరుగురు మృతి

**టిమీడియా, ఏప్రిల్ 26,బీహార్ :** పెళ్లింట తీవ్ర విషాదం నెలకొంది. ఇంటి ముందు వేసిన పెళ్లి పందిరిలో అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బీహార్ రాష్ట్రంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. దర్భంగా లోని బహెరా ప్రాంతంలోగల అలీనగర్‌లో గురువారం రాత్రి 11:15 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేడుకలో భాగంగా రాత్రి పటాకులు కాల్చారు. ఆ నిప్పు రవ్వలు పెళ్లి పందిరికి అంటుకోవడంతో మంటలు చెలరేగాయి. లోపల ఉంచిన కొన్ని మండే పదార్థాల కారణంగా మంటలు వేగంగా మండపం మొత్తం వ్యాపించాయి. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులను సునీల్ పాశ్వాన్ (26), లీలాదేవి (23), కంచన్ దేవి (26), సిద్ధాంత్ కుమార్ (4), శశాంక్ కుమార్ (3), సాక్షి కుమారి (5)గా గుర్తించారు. అగ్ని ప్రమాదంలో మూడు ఆవులు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.



## సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

**టీ మీడియా, ఏప్రిల్ 26, మహానంది:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని టిడిపి నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని పలు వార్డులలో బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేసి, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతకు ఉపాధి అవకాశాలు, స్కూళ్లకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, ప్రతి ఏటా రైతుకు ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి స్త్రీకి నెలకు పదిహేను వందల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను వివరించారు. అనంతరం మీ అమూల్యమైన ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి, శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, పాములేటి, మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరావు, ఇర్ఫాన్, మాబు,మధు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ విద్యార్థికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

**టీ.మీడియా, ఏప్రిల్,26,ఆత్మకూర్:** పట్టణ కేంద్రం లో తెలుగు గేరిలో నివాసం ఉంటున్న వాకిటి కుమార్ మరియు గడ్డమీద సాయిచరణ్ జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మక్తల్ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు విద్యార్థులను అభినందించారు పై తరగతుల్లో కూడా ఇదే విధంగా ప్రతిభను కనబరిచి ముందుకు సాగాలని విద్యార్థులను మంచి భవిష్యత్తుకై మీ అడుగులు వేయాలని చెప్పడం జరిగింది కార్యక్రమంలో నాయకులు, మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా, రైచూర్ పరమేష్, నల్గొండ శీను, తులసిరాజ్ యాదవ్, అజ్మతుల్లా, గంగాధర్, షంషేర్,దస్తగిరి,సాయి రాఘవ, గడ్డం శ్రీను,రఘు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## 10మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ..

**టిమీడియా, ఏప్రిల్ 26, నిజామాబాద్ :** లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం స్క్రూటినీ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అభ్యర్థులు, వారి ప్రతినిధుల ముందర రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా 10మంది అభ్యర్థులు సమర్పించిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు.నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి 42మంది అభ్యర్థులు 90నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీలో 10మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 32 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయన్నారు. అఫిడవిట్ సమర్పించకపోవడం, సక్రమంగా లేకపోవడం, నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయకపోవడం, ప్రతిపాదకుల వివరాలు పొందుపర్చక పోవడం వంటి కారణాల వల్ల పది నామినేషన్లు తిరస్కరించబడ్డాయన్నారు. ఈ మేరకు ఒక్కో అభ్యర్థి వారీగా నామినేషన్ పత్రాలను వారి సమక్షంలోనే పరిశీలిస్తూ, తిరస్కరణకు గురైన నామినేషన్లు ఎందుకు తిరస్కరించబడ్డాయనే వివరాలను స్వయంగా కలెక్టర్ అభ్యర్థులకు వెల్లడించారు.నామినేషన్లు తిరస్కరణకు గురైన వాటిలో మిర్యాల్ కర్ జయప్రకాశ్, పోతు అశోక్, మొహమ్మద్ జమీల్, ఎం.డీ.షాహెద్ ఖాన్, కొండూరు గంగాధర్, పానిగంటి రజితావాణి, చెంచుల అశోక్, బేగరి పోశం, మీసాల శ్రీనివాస్ రావు, వి.మహాతేజ అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాలేదని కలెక్టర్ తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దిగ్భ్రాంతి

**- ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ**

**- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**

**టిమీడియా, ఏప్రిల్ 26, కమ్మర్ పల్లి :** మండల కేంద్రం నుండి బడా పహాడ్ కు వెళ్తుండగా గురువారం అర్ధరాత్రి మల్లారం అటవీ ప్రాంతం కొత్తపేట శివారులో డీసీఎం వ్యాను బోల్తా పడడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదంపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. గురువారం అర్ధరాత్రి బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబం36 మందితో డీసీఎం వాహనంలో వర్ని మండలం బడా పహాడ్ దర్గాకు వెళ్తుండగా నిజామాబాద్ రూరల్ మండలం కొత్త పేట్ క్రాస్ రోడ్డు వద్ద డీసీఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా 15మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు నిజామాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఏరియా ఆస్పత్రితో పాటు వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చనిపోయిన వారికి తొందరగా పోస్టు మార్టం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి చనిపోయిన వారికి ఆర్థిక సహాయం తో పాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వేముల అన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, కమ్మర్ పల్లి మాజీ సర్పంచ్ గడ్డం స్వామీ, నాయకులు సంత నడ్పి రాజేశ్వర్, రెంజర్ల మహేందర్, తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బల్మూరు మండల బీఆర్ఎస్ నాయకులు

**మీడియా, ఏప్రిల్ 26, అచ్చంపేట :** నాగర్ కర్నూల్ జిల్లాలోని బల్మూరు మండల బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండానాగుల గ్రామ మాజీ సింగల్ విండో చైర్మన్ చంద్రమోహన్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రామస్వామి గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ లాలు రెడ్డి, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ బిచ్చన్న తదితరులు బీఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చక ఆ పార్టీకి రాజీనామా చేసి నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈకార్యక్రమంలో బల్మరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు మషాన్న, జిల్లా నాయకులు శ్రీపతి రావు, సుధాకర్ గౌడ్, చుక్క రెడ్డి, తిరుపతి రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లికంటి శ్రీనివాస్, మహమూద్, మహాదేవపూర్ ఎంపీటీసీ ఆంజనేయులు, లక్ష్మయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షల్లో ఫెయిల్ అయితే జీవితం ముగిసినట్టు కాదు

### పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :** నేటి సమాజంలో విద్యార్థులు చిన్న తప్పిదాలకు, అపజయాలకు, అతిగా ఊహించుకొని పరీక్షల్లో ఫెయిల్ అయితే ఇక జీవితమే లేదన్నట్టుగా భయపడి మంచి భవిష్యత్తు ఉన్న జీవితాన్ని మధ్యంతరంగానే ముగించేస్తున్నారు. నవ మాసాలు మోసి, పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను కాదనుకొని, క్షణికావేశంలో తీసుకుంటున్న ఈ అపరిపక్వ నిర్ణయాలు తల్లిదండ్రులను జీవిత కాలం పాటు బాధిస్తుంటాయనే విషయాన్ని పిల్లలు ఆలోచించాల ని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు .ఈ ప్రపంచంలో నూటికి 60 శాతం మంది తమ జీవిత కాలంలో ఏదో ఒక పరీక్షల్లో ఫెయిల్ అయిన వాళ్లేనన్న విషయం తెలుసుకోండి, ముఖ్యంగా అకాడమిక్‌లో సక్సెస్ అయిన వాళ్ళు జీవితంలో సక్సెస్ కాలేకపోతున్నారు, విద్యాపరంగా ఫెయిల్ అయిన వాళ్ల జీవితంలో ఎక్కువగా రాణిస్తున్నట్లు మనందరికీ తెలిసిందే కాదని అన్నారు , అలాగే విద్యాపరంగా ఎదురుదెబ్బలు తిని విజయవంతమైన ప్రసిద్ధ వ్యక్తులలో థామస్ ఎడిసన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, ఓప్రా విన్ఫ్రే, వాల్ట్ డిస్నీ ఉన్నారు. ఈ వ్యక్తులలో ప్రతి ఒక్కరు విద్యాపరమైన సవాళ్లు లేదా వైఫల్యాలను ఎదుర్కొన్నారు, కానీ చివరికి కృషి, సృజనాత్మకత ద్వారా వారి సంబంధిత రంగాలలో విజయం సాధించారు. విద్యార్థులు తల్లిదండ్రులు గురించి ఆలోచించాలి జీవితం విలువైనది.జీవితంలో వచ్చే అనేక సవాళ్లను ధైర్యం గా ఎదురుకోవాలి ఆత్మహత్యలు పిరికిచర్య.ధైర్యంగా ఉండాలి.పేరెంట్స్ స్టూడెంట్స్ పాస్ అయినా ఫెయిల్ అయినా సపోర్ట్ గా నిలవాలి.విద్యా వ్యవస్థని సంస్కరిస్తూ విద్యార్థుల ఆత్మహత్యలు ఒక సంక్షోభమని గుర్తించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం మన అందరీ సమిష్టి బాధ్యత అని పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**- అశ్రునయనాల మధ్య అంతక్రియలు పూర్తి**

**టిమీడియా, ఏప్రిల్ 26,కమ్మర్ పల్లి:** నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం అడవి ప్రాంతం కొత్తపేట శివారులో గురువారం అర్ధరాత్రి డీసీఎం వ్యాన్ బోల్తా పడిన సంఘటనలో కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ ప్రమాదంలో మరో 15 మంది గాయపడగా వారిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన రేంజర్ల స్వామి కుమారుని పుట్టు వెంట్రుకల కోసం వర్ని మండలం బడాపహాడ్ కు 30 మందితో కలిసి గురువారం రాత్రి డీసీఎం వ్యాన్ లో బయలుదేరారు. రాత్రి 11గంటల సమయంలో నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం అటవీ ప్రాంతం దాటిన తర్వాత కొత్తపేట శివారులో డీసీఎం వ్యాన్ బోల్తా పడింది. ఈ ఘటనలో వ్యాన్ క్యాబిన్ లో కూర్చున్న రేంజర్ల శ్యాంసుందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో 16 మంది గాయపడ్డారు. వీరిని ఆంబులెన్స్ ల్లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా రెంజర్ల వసంత అనే మహిళ మృతి చెందారు. గాయపడ్డ 15 మందిలో కొందరు క్షతగాత్రులకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్సలు అందిస్తున్నారు. ఇందులో తీవ్రంగా గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోనే ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. గాయపడ్డ వారిలో చిన్నారులు, మహిళలు ఎక్కువమంది ఉన్నారు. వీరంతా కమ్మర్ పల్లికి చెందిన వారే. సంఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలను జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తయ్యాక శుక్రవారం మధ్యాహ్నం కమ్మర్ పల్లికి తీసుకువచ్చారు. అనంతరం ఇరువురి కుటుంబ సభ్యుల, వేలాదిగా తరలివచ్చిన ప్రజల అశ్రు నయనాల మధ్య ఒకేసారి మృతులు ఇద్దరికీ వేరువేరుగా అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే ప్రమాదంలో రెండు కుటుంబాలకు సంబంధించిన ఇద్దరు ఒకేసారి మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. అంత్యక్రియలో పాల్గొనందుకు వేలాదిగా ప్రజలు, మహిళలు తరలి రావడంతో కమ్మర్ పల్లి జనసంద్రంగా మారింది.ఈ సంఘటనలో మృతి చెందిన రేంజర్ల శ్యాంసుందర్ కు భార్య భారతి, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతురాలు రేంజర్ల వసంతకు భర్త నర్సారెడ్డి, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.



## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**టిమీడియా, ఏప్రిల్ 26,ముత్తారం:** ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. మండలంలోని మచ్చుపేట గ్రామ ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను ఆపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరూ కూడా రూ.50వేల రూపాయల నగదును మించి తీసుకెళ్లరాదని, ఒకవేళ తీసుకెళ్తూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడితే ఎన్నికల అధికారులకు అప్పగించడం జరుగుతుందని సరైన ఆధారాలు చూపిస్తే ఆ నగదును తిరిగి అప్పగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :** గోపాలపేట్ మండలం జయన్న తిరుమలపురం గ్రామంలో వంగూర్ మద్దిలేటి కుమారుడు కుర్మయ్య ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి స్వయంగా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## విగ్రహం పున ప్రతిష్ట ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :** రేవల్లి మండలం చెన్నారం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం పునః ప్రతిష్ట, ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . పూజ కార్యక్రమంలో పాల్గొని దేవుడి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. గ్రామ నాయకులు, ప్రజలతో గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వల్లమ్మ శాంతయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## పల్లకిలో విహరించిన మహానందీశ్వర దంపతులు

**టీ మీడియా, ఏప్రిల్ 26, మహానంది:** మహానంది క్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



# అమెరికాలో ఇజ్రాయెల్ వ్యతిరేక నిరసన..

## -భారత సంతతి మహిళ అరెస్ట్

**టి మీడియా, ఏప్రిల్ 26, న్యూఢిల్లీ :** అమెరికాలో ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల్లో పాల్గొన్నందుకు భారత సంతతికి చెందిన ఓ మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ప్రిన్స్ టన్ యూనివర్సిటీలో నిరసనల కోసం టెంట్లు వేసినందుకు హసన్ సయెద్ అనే విద్యార్థితోపాటు తమిళనాడుకు చెందిన అచింత్య శివలింగన్ అనే విద్యార్థిని కూడా పోలీసులు అరెస్టు చేశారని ప్రిన్స్ టన్ యూనివర్సిటీ ప్రతినిధి జెన్నిఫర్ మోర్రిల్ తెలిపారు. వర్సిటీ క్యాంపస్ లోకి రాకుండా వారిద్దరినీ నిషేధించారని చెప్పారు. వారిపై క్రమశిక్షణా చర్యల ప్రక్రియ చేపట్టాల్సి ఉందని వివరించారు. ప్రిన్స్ టన్ అలూమ్నీ వీక్లీ కథనం ప్రకారం ఉదయం 9 గంటల సమయంలో 110 మంది విద్యార్థులు వర్సిటీ క్యాంపస్ లో క్యాంప్ వేసుకొని ఉన్నారు. కానీ మధ్యాహ్నం అయ్యేసరికి వారి సంఖ్య 300కు పెరిగింది. నిరసనకారుల్లో ప్రిన్స్ టన్ విద్యార్థులతోపాటు ఫ్యాకల్టీ సభ్యులు, స్థానికులు, వర్సిటీతో సంబంధంలేని విద్యార్థులు కూడా ఉన్నారు. వర్సిటీ అధికారుల హెచ్చరికలను పట్టించుకోనందుకు ఇద్దరు ప్రిన్స్ టన్ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారని వర్సిటీ ప్రతినిధి జెన్నిఫర్ మోర్రిల్ చెప్పారు. ఆ తర్వాత మిగిలిన విద్యార్థులు ధర్నా కొనసాగించారన్నారు. అయితే ఈ అరెస్టులను వర్సిటీలోని ఇతర విద్యార్థులు ఖండించారు.

ఈ అరెస్టులను "హింసాత్మకం"గా ఉర్వీ అనే ఫస్టియర్ పీహెచ్ డీ విద్యార్థి అభివర్ణించింది. ఆ విద్యార్థుల చేతులకు పోలీసులు జిప్ టైలను కట్టారని, ఇళ్ల నుంచి ఖాళీ చేయించారని.. వస్తువులు తీసుకొనేందుకు కేవలం ఐదు నిమిషాల సమయం ఇచ్చారని విమర్శించింది. అయితే విద్యార్థుల అరెస్టు లో బలప్రయోగం ఏదీ జరగలేదని, విద్యార్థులు కూడా ప్రతిఘటించలేదని జెన్నిఫర్ తెలిపారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను తప్పుబడుతూ అమెరికాలోని ప్రఖ్యాత యూనివర్సిటీల్లో కొన్నిరోజులుగా విద్యార్థులు నిరసనలు చేపడుతున్నారు.



ఇజ్రాయెల్ సైనిక చర్య ద్వారా లాభం పొందే కంపెనీల నుంచి ప్రిన్స్ టన్ యూనివర్సిటీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అమెరికా రక్షణ శాఖ నిధులతో వర్సిటీ చేపడుతున్న 'యుద్ధ ఆయుధాల'పై పరిశోధనను తక్షణమే నిలిపేయాలని పట్టుబడుతున్నారు. ఇజ్రాయల్ కు చెందిన విద్యాసంస్థలు, సాంస్కృతిక సంస్థలను బహిష్కరించాలని పిలుపునిస్తున్నారు. అన్నింటికీ మించి ఇజ్రాయెల్ వెంటనే గాజాలో కాల్పుల విరమణ చేపట్టాలని పిలుపునిస్తున్నారు. టెక్సాస్ యూనివర్సిటీలో ఆందోళనకు దిగిన విద్యార్థులను పదుల సంఖ్యలో పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. లాస్ ఏంజిలెస్ లోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ క్యాలిఫోర్నియా క్యాంపస్ లో పోలీసులతో విద్యార్థులు ఘర్షణకు దిగారు. అలాగే బోస్టన్ లోని ఎమర్ సన్ కాలేజీలో 108 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. కొలంబియా యూనివర్సిటీలో గత వారం 100 మందికిపైగా నిరసనకారులను అరెస్టు చేసిన పోలీసులు ఈ వారం న్యూయార్క్ యూనివర్సిటీలో 133 మంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే యేల్ యూనివర్సిటీ నుంచి 40 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వార్డులో సుదర్శన్ రెడ్డి, వనజ కూతురైన శ్రీ తేజ అనే అమ్మాయికి రాష్ట్రవ్యాప్త జేఈఈ పరీక్షల్లో 99.4% మార్కులు తెచ్చుకుని వనపర్తి కే గర్వకారణమైన సందర్భంగా, ఆమెకు 30 వార్డు లోని వారి ఇంట్లో ఘనంగా సత్కారం చేయడం జరిగింది. శుక్రవారం 30వ వార్డు లోని సభ్యులైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు మాజీ కౌన్సిలింగ్ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో జేఈఈ మెఇన్స్ లో 99.4 మార్కులతో మంచి ఉత్తీర్ణత సాధించిన శ్రీ తేజకు కాలనీ సభ్యులతో కలిసి వారి ఇంటికెళ్లి ఆమెను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి లో ఏ విద్యార్థి, విద్యార్థిని అయినా మంచి మార్పులు సాధించినట్లు తెలిసిన వెంటనే వెళ్లి వారి సత్కరించడం సన్మానించడం జరుగుతుందని అఖిలపక్ష ఐక్యవేదిక గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆయన విద్యార్థులకు సందేశం ఇస్తూ విద్యార్థులు తమ తమ స్కిల్ను బట్టే చదివిలో ముందుకు వెళ్లాలని ఎవరు ఎంత రాసిన రాసినంతనే మార్పులు వస్తాయని బాధపడకుండా ముందుకు వెళ్లాలని ఎలాంటి అఘాయిత్యాలు చేసుకోవద్దని, విద్యార్థి, విద్యార్థినిలకు సలహా ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తో పాటు కాలనీవాసులు విజేత రాములు, శ్రీనివాసులు, విష్ణు, రామ్ దేవ రెడ్డి , బిక్షపతి, శివకుమార్, నరేష్, కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి నియామకం

**౨ గాండ్ల నరేందర్ వనపర్తి జిల్లా ఫిషర్మెన్ వైస్ చైర్మన్**

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఫిషర్మెన్ ఇన్చార్జిగా నియమించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ అధ్యక్షుడు మెట్టు సాయికుమార్ కి, రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కి, వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డికి, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గాండ్ల నరేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడుతూ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ గెలుపు కు కృషి చేస్తూ ప్రతి ఒక మత్స్యకార కుటుంబాలను కలిసి వారికి అందే ప్రయోజనాలను వారికి వివరించి కాంగ్రెస్ పార్టీ అయినా చేతి గుర్తుకు ఓటు వేసే విధంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది .



## పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియా కీలకంగా పని చేయాలి

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం కోసము సోషల్ మీడియా చాలా కీలకంగా పని చేసిందని ఎన్నో కష్టాలలో అయినా చలించకుండా పార్టీ వెంట ఉండి తమకు అండగా ఉంటూ ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని తీసుకెళ్లడంలో సోషల్ మీడియా విజయవంతంగా ముందుకు సాగిందని సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎలక్షన్లో ఇంతకన్నా ఎక్కువ క్రియాశీలకంగా పనిచేసి అత్యధికంగా పార్లమెంట్ స్థానాల గెలుపు కోసం సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ అందరూ పనిచేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా చైర్మన్ సతీష్ మన్నె ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నవీన్ పట్టేం సామా రామ్మోహన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, కోకో ఆర్డినేటర్ చంద్రశేఖర్, అసెంబ్లీ కోకో కోఆర్డినేటర్ గడ్డం వినోద్, గోపాల్ పేట్ మండలం కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, కో కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, పెద్దమందడి కోఆర్డినేటర్ గట్టు రాజు, పెబ్బేరు కోఆర్డినేటర్ శ్రీకాంత్, శ్రీరంగాపురం కోఆర్డినేటర్ సోప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :** అడ్డాకుల మండలం తిప్పయి పల్లి తాండలో హన్మంత్ నాయక్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



**ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన జిల్లెల చిన్నారెడ్డి**

శ్రీ శ్రీ శివాలయ విగ్రహం ప్రతిష్ట , ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .అడ్డాకుల మండలం కాటారం గ్రామంలో శ్రీ శ్రీ శివాలయ విగ్రహం ప్రతిష్ట , ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . పూజ కార్యక్రమంలో పాల్గొని భగవంతుడి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రైస్ మిల్ ప్రారంభించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ.మీడియా, ఏప్రిల్, 26, ఆత్మకూరు:** మండల కేంద్రంలో రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఫుల్ మామిడి రమేష్ ఆహ్వానం మేరకు రైస్ మిల్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి గారు, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు, రాష్ట్ర కల్లుగీత కార్మిక నాయకులు కేశం నాగరాజు గౌడ్, ముఖ్య అతిథులుగా రైస్ మిల్ ప్రారంభోత్సవం చేశారు, అనంతరం అసోసియేషన్ రమేష్ నాయకులకు శాలువాతో సత్కరించి పేమెంటు ఇవ్వడం జరిగింది, రైతులకు అందుబాటులో ఉండే రైస్ మిల్ ఇలాగే ఎల్లవేళలా రైతులకు తోడ్పడుతూ అండగా ఉండాలని తెలిపారు కార్యక్రమంలో నాయకులు, మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా,రైచూర్ పరమేష్,నల్గొండ శీను, తులసిరాజ్ యాదవ్, మొగిలి గంగాధర్ గౌడ్, ఎస్టిడిశీను, సాయి రాఘవ, తాండూర్ సుదర్శన్ శెట్టి, రఘు గౌడ్, మరియు అసోసియేషన్ మెంబర్, టౌన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## డోలహరణం కు హాజరైన పురపాలక చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 26,ఆత్మకూరు** :పట్టణ కేంద్రంలో డోలాహరణం( నామకరణం) కు బీసీ కాలనీ లో హాజరై గడ్డమీది నరేష్ కుమార్ దంపతులను మరియు చిన్నారిని ఆశీర్వదించిన పురపాలక చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ మరియు వైస్ చైర్మన్ ఎనుముల విజయ్ భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,కౌన్సిలర్ గడ్డమీద శ్రీనివాసులు, మండ్ల రామకృష్ణ, చెన్నయ్య, తెలుగు అశోక్,తదితరులు పాల్గొన్నారు.



## బంగారం ప్రియులకు కాస్త రిలీఫ్

**-మూడు రోజులుగా ధరలో తగ్గుదల**

**టి మీడియా, ఏప్రిల్ 26, ఢిల్లీ :** బంగారం ధరలు కాస్త శాంతిస్తున్నాయి. తులం బంగారం రూ. 80 వేలకు చేరువకానుంది అన్న వార్తల నడుమ తాజాగా జరుగుతోన్న పరిణామాలు కాస్త ఊరటనిస్తున్నాయి. గడిచిన రెండు నెలలుగా ఆకాశమే హద్దుగా పెరిగిన బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడినట్లు కనపిస్తోంది. ముఖ్యంగా గడిచిన మూడు రోజులుగా బంగారం ధరలో తగ్గుదల కనిపిస్తోంది. ఒక్కే రోజే తులం బంగారంపై ఒకేసారి రూ. 1500 తగ్గి బంగారం కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఇక తాజాగా శుక్రవారం కూడా మార్గంలో ధరలో స్వల్పంగా తగ్గుదల కనిపించింది. ఇంతకీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..దేశ రాజధాని న్యూఢిల్లీలో శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,390గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,410 వద్ద కొనసాగుతోంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 66,240కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,260 వద్ద కొనసాగుతోంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,090కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,190 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,240గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,260 వద్ద కొనసాగుతోంది.తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌లో శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,240 కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,260 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడతో పాటు, విశాఖపట్నంలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,240కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,260 వద్ద కొనసాగుతోంది.



## రెట్టింపైన ఖర్చు చేయని ఎంపీ నిధులు

**రెండింతలు పెరిగి 16 శాతంకిపెరిగాయి**

**టిమీడియా, ఏప్రిల్ 26,న్యూఢిల్లీ :** 2019లో పార్లమెంటుకు ఎన్నికైన ఎంపిలు స్థానిక ప్రాంత అభివృద్ధి పథకంకింద వారికి కేటాయించిన నిధులను వినియోగించలేదని వెల్లడైంది. 2014లో ఎన్నికైన ఎంపిలు కూడా ఆ నిధులను వినియోగించలేదని స్పష్టమైంది. ఈ పథకం కింద ఖర్చు చేయని నగదు 2014-19 (8.7 శాతం)తో పోలిస్తే.. ప్రస్తుత పదవీకాలం పూర్తయ్యే నాటికి రెండింతలు పెరిగి 16 శాతంకి చేరాయని పేర్కొంది.ఏప్రిల్ 2024 వరకు స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మొత్తం రూ.5,185 కోట్లు జిల్లా యంత్రాంగ ఖర్చు చేయాల్సి వుండగా, రూ.842 కోట్లు ఇప్పటికీ ఖర్చు చేయలేదని తేలింది. కరోనా సమయంలో ఈపథకం దాదాపు 18 నెలలు నిలిపివేయబడినప్పటికీ.. మొత్తం నగదులో ఖర్చు చేయని నగదు వాటా మూడు రెట్లు పెరిగింది. 2014-19లో రూ.12,945 కోట్లు విడుదల చేయగా, కరోనా తర్వాత ఈ పథకానికి ప్రభుత్వం విడుదల చేసే నిధులు సగానికి పైగా తగ్గాయి.15వ లోక్‌సభతో (2004-09) పోలిస్తే.. మొత్తం కేటాయించిన నిధులు (రూ.10,926) కాగా, వాటిలో ఖర్చు చేసింది (రూ.379 కోట్లు ) కేవలం 3.4 శాతం మాత్రమేనని తేలింది.ప్రతిఏడాది ప్రతి ఒక్క పార్లమెంటు సభ్యునికి వారి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం రూ. 5కోట్లు కేటాయిస్తుంది. తమ నియోజకవర్గాల్లో నిర్వహించాలనుకుంటున్న అభివృద్ధి పనులను చేపట్టాల్సిందిగా ఎంపిలు జిల్లా యంత్రాంగానికి లేఖ రాస్తారు.2019ఎన్నికైన ఎంపిలు వారి నియోజకవర్గాల్లో కేవలం 96.3 శాతం నిధులనుమాత్రమే వినియోగించినట్లు నివేదిక స్పష్టం చేసింది. 15వ లోక్‌సభ (102.7) శాతం నిధులు వినియోగించగా, 16వ లోక్‌సభ 99 శాతం నిధులను వినియోగించింది.హర్యానా కేవలం (74 శాతం) అత్యంత తక్కువ నిధులను వినియోగించగా, జమ్ముకాశ్మీర్ (77.5 శాతం), తెలంగాణ (78శాతం), పశ్చిమబెంగాల్ (80శాతం) నిధులను ఖర్చు చేశాయి. ఎపి 131 శాతం, గుజరాత్ 109 శాతం, కర్ణాటక 107.9 శాతం, హిమాచల్ ప్రదేశ్ 105 శాతం ఖర్చు చేసినట్లు నివేదిక తెలిపింది.




## పలు సమస్యలపై కార్పొరేటర్ ను కలిసిన డివిజన్ ప్రజలు

**టీ మీడియా, ఏప్రిల్ 26, గోదావరిఖని:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్లో వెంటనే ఉన్న పలు సమస్యలను సింగరేణి అధికారులకు, మున్సిపల్ అధికారులకు తెలియజేసి పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ కార్పొరేటర్ దొంత శ్రీనివాసును శుక్రవారం డివిజన్ ప్రజలు కలిశారు. సందర్భంగా మంచినీరు, సిసి రోడ్డు, కల్వర్టు బ్రిడ్జి, వీధిలైట్లు, గ్రంథాలయం, సీనియర్ సిటిజన్ భవన్, మహిళా భవన్, నిరుద్యోగులకు, ఉపాధి కల్పన, ఓపెన్ జిమ్,తదితర సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ ను కాలనీవాసులు కోరారు. ఓసీపీ 5 ప్రభావిత ప్రాంతాలను సింగరేణి యాజమాన్యం గాలికి వదిలేసిందని పేరుకే మినరల్ వాటర్ ప్లాంట్ అని స్వచ్ఛమైన నీటిని అందించడంలో సింగరేణి అధికారులు, యాజమాన్యం విఫలమైందన్నారు. మౌలిక వసతుల కల్పనకు మున్సిపల్ అధికారులు, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వీటిని వెంటనే పరిష్కరించేందుకు కార్పొరేటర్ కృషి చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం మౌలిక వసతులు కల్పించకుంటే కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమాలు ముట్టడి చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## లక్నవరం పర్యాటక కేంద్రాన్ని మరింత అభివృద్ధి పరుస్తాం

**మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

**టిమీడియా, ఏప్రిల్ 26,గోవిందరావుపేట:** మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం అయిన లక్నవరం సరస్సును ముందు ముందు ఎంతో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి సంస్థ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం సరస్సును మంత్రి సీతక్క సందర్శించి వీక్షించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ లక్నవరం కొండల నడుమున అందమైన ప్రకృతి ఒడిలో పుట్టిన లక్నవరం సరస్సు అన్నారు. అనంతరం సీతక్క తన సహచరులతో కలిసి సరదాగా బోటింగ్ చేసి లక్నవరం అందాలను వీక్షించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరుస్తామని ఇంకా లక్నవరం అందాలను ద్విగుణీకృతం చేసి, అత్యంత రమణీయ సరస్సు అందాలను పర్యాటకులకు ఇంకా అందంగా చూయించే విధంగా లక్నవరం సరస్సును తీర్చి దిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.




## లోక్‌సభ స్థానాలకు బరిలో 39 మంది అభ్యర్థులు

**టిమీడియా, ఏప్రిల్ 26, భువనేశ్వర్ :** ఒడిశాలో నాలుగు లోక్‌సభ సీట్లకు గాను 39 మంది అభ్యర్థులు, 28 అసెంబ్లీ స్థానాలకు గాను 266 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల అధికారులు శుక్రవారం తెలిపారు. కలహండి, నబరంగ్‌పూర్, కోరాపుట్, బెర్హంపూర్ లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు 28 అసెంబ్లీ స్థానాలకు మే 13న పోలింగ్ జరగనుంది. 39 మంది అభ్యర్థులు 75 నామినేషన్ పత్రాలు, 266 మంది 483 పత్రాలు సమర్పించారని, ఒక అభ్యర్థి అనేక నామినేషన్ పత్రాలను సమర్పించారని ఆ అధికారి తెలిపారు. బెర్హంపూర్ లోక్‌సభ స్థానానికి అత్యధికంగా 24 నామినేషన్లు వచ్చాయని చెప్పారు. బెర్హంపూర్ అసెంబ్లీ సీటుకి గరిష్టంగా 30 నామినేసన్ పత్రాలు దాఖలు కాగా, నబరంగ్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని ఝురిగావ్‌కి కేవలం ఐదు పత్రాలు దాఖలైనట్లు తెలిపారు. ఏప్రిల్ 26న నామినేషన్ పత్రాల పరిశీలన, ఏప్రిల్ 29 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా పేర్కొన్నారు.ఒడిశాలో మొత్తం 21 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. నాలుగు స్థానాలకు మే 13 అసెంబ్లీ ఎన్నికలతో పాటు పోలింగ్ నిర్వహించనున్నారు. మిగిలిన స్థానాలకు మే 20, మే 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. పోలింగ్ తేదీల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఒడిశా ప్రభుత్వం సెలవు ప్రకటించింది.




## డ్రైనేజీలో మట్టి తొలగింపుకు కృషి చేస్తా.

**టీ మీడియా, ఏప్రిల్ 26,గోదావరిఖనిప్రతినిధి:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 33 వ డివిజన్లో గల పరుశురాం నగర్, గొల్లవాడలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో మట్టి తొలగింపుకు కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ కృషి చేశారని కాలనీవాసులు తెలిపారు. శుక్రవారం డ్రైనేజ్ పూడికతీత కోసం కార్పొరేటర్ ను సంప్రదించగా కార్పొరేషన్ సిబ్బంది, అధికారులతో మాట్లాడి వెంటనే పూడికతీత పనులు చేపట్టే విధంగా కృషి చేసి పుడుకతీతకు సహకరించిన దొంత శ్రీనివాస్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ డివిజన్లో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తొందరగా పరిష్కారం అయ్యేందుకు ముందు ఉంటానని తెలిపారు.



## పక్షులు, మూగజీవాల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు..

**టీ మీడియా, ఏప్రిల్ 26, గోదావరిఖని ప్రతినిధి:** వేసవికాలం కావడంతో పశువులు,పక్షుల దాహర్తి తీర్చడానికి నగరంలో వివిధ చోట్ల నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నమని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థల్లో ఏర్పాటు చేసిన 11 ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన నీటితోట్లనుశుక్రవారం కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో పశువులు ఎక్కువగా తిరిగే ప్రాంతాలను గుర్తించామని అన్నారు. గుర్తించిన అన్ని ప్రాంతాల్లో దశలవారీగా నీటి తొట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా ఈ నీటితోట్లను స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై నిరంతరం నీరు ఉండేలా చూసుకుంటూ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ ఈ చిన్నారావు, డిఇఇ జమీల్, ఏఇ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



**డోలహరణం కు హాజరైన పురపాలక చైర్మన్**

ఆత్మకూరు పట్టణ కేంద్రంలో డోలాహరణం( నామకరణం) కు బీసీ కాలనీ లో హాజరై గడ్డమీది నరేష్ కుమార్ దంపతులను మరియు చిన్నారిని ఆశీర్వదించిన పురపాలక చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ మరియు వైస్ చైర్మన్ ఎనుముల విజయ్ భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,కౌన్సిలర్ గడ్డమీద శ్రీనివాసులు, మండ్ల రామకృష్ణ, చెన్నయ్య, తెలుగు అశోక్,తదితరులు పాల్గొన్నారు

## జగనన్న ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి

**టీ మీడియా, ఏప్రిల్ 26, మహానంది:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి అని వైసిపి నాయకులు గజ్జ పెద్ద పకీరయ్య అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని కొత్త కొట్టాల, గాజులపల్లె మెట్ట యందు రెండవ రోజు ఇంటింటికీ ప్రచారం తిరుగుతూ, సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి, పథకాల లబ్దిని వివరించి,ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను అమలు చేసి, వాటిని ప్రజల దతి చేకూర్చిన ఘనత వైయస్సార్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులై ఉంటే చాలు, వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు చేసామన్నారు.జగనన్న ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని, ఇతర రాష్ట్రాల సైతం ఆదర్శంగా తీసుకున్నారంటే, అది మన ప్రభుత్వం గొప్పతనం మాత్రమే అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

